క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి



ఆదెప్పను సన్మానిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి గ్రామస్థాయిలోనూ కృషి చేస్తామని ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి, రాళ్లనంతపురం మాజీ సర్పంచు ఆదెప్ప అన్నారు. మంగళవారం రాళ్లపల్లిలోని ఆయన స్వగృహంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు రాము, కేశవ, నాగేంద్ర, ఓబన్న, మంద నాగరాజు, వెంకటేశులు, మారాంజప్ప, నాగరత్నమ్మ, శివయ్య, పెద్దన్న, గంగప్పలు పూలమాలలు వేసి సత్కరించారు.ఆదెప్ప మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టినందుకు అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైభవంగా అక్కదేవతల జాతర



కరుట్లపల్లిలో అలంకరణలో అక్కదేవతలు

కూడేరు: కరుట్లపల్లిలో అక్కదేవత జాతరను మంగళవారం వైభవంగా జరుపుకున్నారు. అక్క దేవతలకు అర్చకులు వెండి ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, పూజలు చేశారు. ఆలయం చుట్టూ పన్నేరపు బండ్లు తిప్పారు.

శుభకార్యం



వధూవరులను ఆశీర్వదిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సురేష్ కుమార్తె లాస్య, లోకేష్ రిసెప్షన్ వేడుకలకు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. మంగళవారం బొమ్మనహాళ్‌లో రిసెప్షన్ జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకులు పయ్యావుల సత్యన్న, సర్పంచ్ పరమేశ్వర, కోటేశ్వరరెడ్డి, డాక్టర్ బసప్ప, ఫొటో బసవరాజు, నాగరాజు, లక్ష్మీనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

పెన్నోబిలం ఆదాయం రూ.10,96,642

ఉరవకొండ రూరల్: పెన్నహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయ హుండీ కానుకలు ఆలయ అధికారుల సమక్షంలో మంగళవారం లెక్కించారు. ఆలయ ఈఓ రమేష్‌బాబు మాట్లాడుతూ 48 రోజులకు గాను భక్తులు సమర్పించిన హుండీ కానుకల రూపంలో రూ.10,96,642 ఆదాయం వచ్చిందని, రెండు అమెరికన్ డాలర్స్, వెండి మిశ్రమ వస్తువులు 2 కేజీలా 600 గ్రాములు, బంగారు మిశ్రమ వస్తువులు 11.100 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, పోలీసులు, బ్యాంకర్లు, గుంతకల్లు హనుమాన్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వాసవీమాత చరప్రతిష్ట



నూతన వెండి విగ్రహాన్ని ఊరేగింపుతో తీసుకెళ్తున్న ఆర్యవైశ్యులు

కణేకల్లు: కణేకల్లులో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవీ మాత చర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆర్యవైశ్యులు నూతనంగా వాసవీమాత విగ్రహాన్ని 14 కేజీల వెండితో చేయించారు. అమ్మవారి విగ్రహాన్ని ఆర్యవైశ్యులు చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయం నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు కలశాలతో ఊరేగించారు. అనంతరం ఆలయంలో చర ప్రతిష్ట చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్‌కే బద్రీనారాయణ, సతీష్ గుప్తా, సుబ్రమణ్యం, అవ్వ తిమ్మప్ప, రాఘవేంద్ర గుప్తా, రైస్ మిల్లు చంద్ర, బి.సత్యనారాయణ, నాగరాజు, ఆర్‌కే వంశీ, వరుణ్, రాకేష్ పాల్గొన్నారు.

ఆర్డీటీని కాపాడుకుందాం

కళ్యాణదుర్గం రూరల్: కలసికట్టుగా పోరాడి ఆర్డీటీని కాపాడుకుందామని ప్రభుత్వ ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో ఆర్డీటీని కాపాడుకుందాం నినాదంతో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. అనంతరం ఆర్డీఓ వసంతబాబుకు వినతిపత్రం అందించారు.

ఆయిల్‌ఫామ్ సాగు చేసుకోండి

వజ్రకరూరు: ఆయిల్ ఫాం సాగుకు ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఉరవకొండ డివిజన్ హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య తెలిపారు. మంగళవారం గంజికుంట గ్రామంలో రైతు పెద్ద వీరప్ప పొలంలో సాగు చేసిన ఆయిల్‌ఫాం పంటను హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉరవకొండ డివిజన్ పరిధిలో 2024-25లో 82 మంది రైతులు 110 హెక్టార్లలో ఆయిల్‌ఫాం పంట సాగు చేసినట్లు తెలిపారు. ఒక హెక్టారుకు రూ.72వేలు అందించనున్నట్లు తెలిపారు. ఒక రైతుకు హెక్టారు నుంచి 25 హెక్టార్ల వరకు రాయితీ వర్తిస్తుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా, వన్‌బీతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



ఉరవకొండ - పెన్నహోబిలం రహదారిపై ప్రమాదకర మలుపు



ఉదిరిపికొండ వద్ద అత్యంత ప్రమాదకర మలుపు



చిన్నముష్టూరు సమీపంలో...

ఆదమరిస్తే..అనంతలోకాలకే!

- 42వ జాతీయ రహదారిపై ప్రమాదకర మలుపులు
- ఉరవకొండ – బళ్లారి రహదారిపై నిత్యం ప్రమాదాలే
- వరుస ప్రమాదాలతో హడలెత్తుతున్న వాహనదారులు

ఉరవకొండ: అనంతపురం-బళ్లారి 42వ జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. జాతీయ రహదారి వెంబడి అత్యంత ప్రమాదకర మలుపులు ఉన్నాయి. దీంతో నిత్యం అధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అనంతపురం నుంచి వయా ఉరవకొండ మీదుగా బళ్లారి వరకు 18 ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ముఖ్యంగా ముద్దాలపురం, ఉదిరిపికొండ, పెన్నహోబిలం, ముష్టూరు, బూదగవి, విడపనకల్లు తదితర గ్రామాల వద్ద వచ్చే మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. గత ఏడాది 2024 మే నెల నుంచి 2025 మే వరకు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే అత్యధిక శాతం ప్రమాదకర మలుపులు వద్ద చోటు చేసుకున్నవే కావడం విశేషం. ఏడాది వ్యవధిలోని 18 మంది మృత్యువాత పడగా, 58 మంది గాయలపాలయ్యారు. ఇంతటి ప్రమాదక మలుపులు ఉన్న చోట అధికారులు, పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?



జాతీయ రహదారిలో నిత్యం అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రమాదాల్లో వాహనదారుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోకపోవడం సరికాదు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదక మలుపులున్న చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– నవీన్‌రెడ్డి, కూడేరు

అవగాహన పెంచాలి



అనంతపురం నుంచి బళ్లారికు వెళ్లే రహదారుల్లో అనేక ప్రమాదకర మలుపులు కనిపిస్తాయి. రెప్పపాటున వాహనదారులు నిర్లక్ష్యం చేస్తే ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొనడం ఖాయం. ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత అధికారులు వాహనదారులు, ప్రజలకు చైతన్యం కల్పించాలి.

– రామాంజనేయులు, కండక్టర్, ఉరవకొండ

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం



మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాం. ఇప్పటికే జాతీయ రహదారి వద్ద చాలా చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తాం.

– కావ్య, జేఈ, ఆర్‌అండ్‌బీ ఉరవకొండ

కళ్ల ముందే ప్రమాదాలెన్నో చూశా..



బూదగవి వద్ద జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలు కళ్ల ముందే చూశా. అమాయకుల ప్రాణాలు పోగొట్టుకున్నారు. బూదగవి వద్ద గతంలో శుభకార్యం చూసుకొని తిరిగి వెళ్తుండగా ఓ కుటుంబం ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొనడంతో 9 మంది మృత్యువాత పడ్డారు. ఆ దుర్ఘటన ఇప్పటికీ కళ్ల ముందు కదలాడుతోంది.

– ధనంజయ, బూదగవి

కుట్టు శిక్షణ స్కాంపై విచారణ జరపాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు

ఉరవకొండ: కుట్టు శిక్షణ స్కాంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ బీసీ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు, మాజీ మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వజ్రకరూరు ఎంపీపీ రమావత్ దేవిబాయి, సర్పంచ్ మోనాలీసా, పార్టీ నియోజకవర్గ అధ్యక్షురాలు కొకుంట్ల వసంతమ్మలతో కలిసి బోయ సుశీలమ్మ విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వం సంపద సృష్టించడం ఏమోగానీ సొంత జేబులు నింపుకోవడానికి మాత్రం ఏ చిన్న అవకాశాన్ని వదలడంలేదన్నారు. ఎన్నికలకు ముందు అనేక అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత సూపర్‌సిక్స్ పథకం అమలు చేయలేదన్నారు. బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, కాపులకు ఇచ్చే కుట్టు శిక్షణలోనూ రూ.కోట్లు కొట్టేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు, పరికరాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు చూపి రూ.257 కోట్ల స్కీమ్‌లో రూ.150 కోట్లు దండుకోవడానికి సిద్ధపడ్డారన్నారు.ఈస్కాంలో ఉమ్మడి సత్యసాయి జిల్లాకు చెందిన బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత భర్తతో పాటు కాంట్రాక్టర్, ఇతర అధికారులకు పెద్ద ఎత్తున పర్సంటేజీలు కూడా ముట్టాయని ఆరోపించారు.

అ‘పూర్వం’.. ఆనందం



42 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

కణేకల్లు: కణేకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళవారం ఎంతో సరదాగా గడిపారు. 42 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల వేదికగా అందరూ కలిసి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 1983-84 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం జరిగింది. సొంతూళ్లో పదో తరగతి పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించి... ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ బిజీగా ఉంటున్న మిత్రులంతా నాలుగు దశాబ్దాల తర్వాత పాఠశాలలో కలిశారు. మురిశారు. తొలుత సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థుల పిల్లలు చేసిన భరత నాట్యంతోపాటు పలు నృత్య ప్రదర్శనలు అందరికీ విశేషంగా ఆకట్టుకున్నాయి. చదువులు చెప్పిన గురువులు నాగరాజు, వన్నూరుసాబ్‌లకు పాదాభివందనం చేసి, ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శాలువా కప్పి, జ్ఞాపికలు అందించారు. మండల విద్యాధికారి లక్ష్మన్ననుసన్మానించారు.

ఆర్డీటీని కాపాడుకుందాం..అందరూ కలసిరండి



కార్యకర్తలతో మాట్లాడుతున్న సమన్వయకర్త రంగయ్య, ఉమా

శెట్టూరు : ఆర్డీటీని కాపాడుకునేందుకు అన్నివర్గాల వారూ కలిసి రావాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. ‘సేవ్ ఆర్డీటీ’ కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం శెట్టూరు మండలంలో పర్యటించారు. బైక్ ర్యాలీకి సంబంధించి రూట్ మ్యాప్ పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులతోపాటు ఎంపీపీ సోమనాథరెడ్డి, మండల కన్వీనర్లు ఎమ్మెస్ హనుమంతరాయుడు, గోళ్ల సూరి, చంద్రశేఖర్‌రెడ్డి, కంబదూరు హనుమంతరాయుడు, జడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు హరినాథరెడ్డి, మహాబలి, నాయకులు టైలర్ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. సేవ్ ఆర్డీటీ కార్యక్రమంలో భాగంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వర్ నాయుడుతో కలిసి ఆయన మండలంలో పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 17న బ్రహ్మసముద్రం నుంచి శెట్టూరు, కుందుర్పి, కంబదూరు మండలాల మీదుగా కళ్యాణదుర్గం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోనాపురం గంగాధరప్ప, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, మండల కన్వీనర్లు పాలబండ్ల చంద్రశేఖరెడ్డి, ఎమ్మెస్ హనుమంతరాయుడు, గోళ్లసూరి, కదిరిదేవర పల్లి హనుమంతరాయుడు, కార్మిక సంఘం అధ్యక్షుడు తలారి సంజీవ , నాయకులు గోపాల్ రెడ్డి, మంజు, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, గోపారం శ్రీనివాసులు, అంజి, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు మురళి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు పాతలింగ, ఎంపీటీసీలు సువర్ణమ్మ, నాగలక్ష్మీ, మాజీ ఎంపీపీ మహదేవప్ప, జిన్నామల్లి , ఎరడికెర ఎర్రిస్వామి, నజీర్, ఎల్లప్ప, కొండాపురం రాము, తిమ్మారెడ్డి, ఏసేప్, మంజు, నటరాజ్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన

కుందుర్పి: సేవ్ ఆర్‌డీటీ–సేవ్ అనంతపురం కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ రూట్ మ్యాప్‌ను సమన్వయకర్త తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు ఉమా మహేశ్వర్ నాయుడు తదితరులు మంగళవారం పరిశీలించారు. ఫెర్రర్ ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులతో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, మహిళా విభాగం డివిజన్ అధ్యక్షురాలు నాగలక్ష్మీ, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, ఐటీ విభాగం అధ్యక్షులు మరిస్వామి, డాక్టర్ల విభాగం అధ్యక్షులు బొమ్మయ్య, నాయకులు భీమప్ప, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రాజగోపాల్, సర్పంచ్ రామూర్తి, ఎంపీటీసీ ఈరన్న, మర్చంట్ గోపాల్, తెనగల్లు లింగప్ప, వార్డు సభ్యులు మంజు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం



ఆలయంలో పూజలు చేయిస్తున్న మెట్టు, తదితరులు

కణేకల్లు: స్థానిక తారకరామనగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధనోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గురుపూజ, గణపతి పూజ, అభిషేకం, హోమాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. వేడుకల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, వైఎస్సార్‌సీపీ జిల్లా పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఆర్కే బద్రీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, గోపులాపురం సర్పంచు ప్రకాష్ చౌదరి, నాయకులు బోర్‌వెల్ ఆనందరెడ్డి, సుధారెడ్డి, రామకృష్ణ, వై.ప్రదీప్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: గోనేహాళ్‌లో మంగళవారం రాత్రి వీరబ్రహ్మేంద్రస్వామి పూల రథోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మేంద్రస్వామి మాలధారణ చేసిన వారు 41 రోజులు మాలలు వేసి మంగళవారం ఇరుముడి కట్టుకున్నారు. పూల రథోత్సవంలో ఉంచి చిత్రపటాన్ని ఊరేగించారు.

నేటి నుంచి స్వామి ఆరాధనోత్సవాలు

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు ఆరాధనోత్సవాలు జరగనున్నాయి. విరుపాక్షేశ్వరస్వామి ఆశ్రమ పీఠాధిపతులు ఈశ్వరస్వామి ఆధ్వర్యంలో బుధవారం పంచామృతాభిషేకాలు, ఆరాధన పూజలు, గురువారం గణపతిపూజ, స్వస్తి పుణ్యహ వాచనం తదితర పూజలు, ఉదయం 10: 30 గంటలకు వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ఏకవార రుద్రాభిషేకం, రథబలి పూజలు, పూర్ణాహుతి హోమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం రథోత్సవం జరుగుతుంది.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఉరవకొండ రూరల్: ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, జిల్లా నాయకులు రంగారెడ్డి, పెద్దముష్టూరు వెంకటేష్‌లు తెలిపారు. మంగళవారం చిన్నముష్టూరులో కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పెద్దముష్టూరు, చిన్నముష్టూరు కౌలు రైతుల సంఘం నూతన కమిటీని ఎంపిక చేశారు. పెద్దముష్టూరు కమిటీ అధ్యక్షుడుగా శీనప్ప, కార్యదర్శిగా రవికుమార్, సహాయ కార్యదర్శిగా తిప్పయ్య, కోశాధికారిగా మారెన్న, తిమ్మప్ప, కిష్టప్ప, హరి, ఆదిలక్ష్మి ఎంపికయ్యారు. చిన్నముష్టూరు అధ్యక్షుడిగా గంగన్న, కార్యదర్శిగా రామాంజనేయులు ఎంపికయ్యారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

ఉరవకొండ రూరల్: ఆడపిల్లలు పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో కిశోరి వికాసం కార్యక్రమం ఏసీడీపీఓ ఎల్లమ్మ అధ్యక్షతన జరిగింది. సీడీపీఓ మాట్లాడుతూ బాలికలు రుతుక్రమం సమయంలో శుభ్రత పాటించి, ఐరన్, ప్రొటీన్ లాంటి ఆహారం తీసుకోవాలన్నా రు. సూపర్‌వైజర్లు విజయకుమారి, శ్రీరేఖ, ఏఎన్ఎం మాలాశ్రీ, నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వడదెబ్బ ప్రాణాంతకం

బొమ్మనహాళ్: వడదెబ్బ ప్రాణాంతకమని పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆశావర్కర్లు, వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ మాట్లాడుతూ వడదెబ్బపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ ఈశ్వరయ్య, పీహెచ్ఎన్ చిలకమ్మ, సూపర్‌వైజర్ యుగేందర్, స్టాఫ్‌నర్సు రోజా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి సీతారాముల విగ్రహ ప్రతిష్ట

కుందుర్పి: తూముకుంటలో బుధవారం నుంచి గురువారం వరకు వినాయక, సీతారాము లు, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం గోపూజ, గంగపూజ, , గురువారం సుప్రభాత సేవ, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ఉంటాయని సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీ బసవరాజు తదితరులు తెలిపారు.

ఉంతకల్లులో భగవద్గీతపై ప్రచారం

బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లులో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని చేశారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఉరవకొండ కమిటీ అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ భగవద్గీతను ప్రతి ఒక్కరూ జీవితంలో ఒకసారయినా చదివి, పరమార్థం తెలుసుకోవాలన్నారు. అనంతరం భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరేంద్ర, శేఖర్, బాలు, సుజాత, యల్లమ్మ, చందు, నిఖిల్, సువర్ణ, సుమతి, హరి కృష్ణ, విష్ణు, ఉమాదేవి పాల్గొన్నారు.

12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

బొమ్మనహాళ్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ మోహన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో 100 మంది, ద్వితీయ సంవత్సరంలో 17 మంది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కూడేరు: కూడేరులోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కుళ్లాయిస్వామి మంగళవారం తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ,కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



వైద్యాధికారిణికి వినతి పత్రాన్ని అందిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి, ఆశావర్కర్లు

కూడేరు: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆశావర్కర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో కలిసి ప్రధాన కార్యదర్శి నాగమణి పీహెచ్‌సీలో వైద్యాధికారిణి ఉషారాణికి వినతి పత్రాన్ని అందజేశారు. నాగమణి మాట్లాడుతూ ఈ డిమాండ్ల సాధనకు ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లంతా పాల్గొంటారని ఆమె తెలిపారు. సీహెచ్ఓ సరోజమ్మ, ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కోశాధికారి భారతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

వజ్రకరూరు: కొనకొండ్లలో కిశోర వికాసం - సమ్మర్ క్యాంపులో భాగంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతూ కిశోర వికాసం కార్యక్రమం జూన్ 10 వరకు జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

రాయదుర్గంటౌన్: బెంగళూరులో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఎస్.పాలయ్య (38) మంగళవారం మృతిచెందాడు. తాపీ మేస్త్రీగా పనిచేసే పాలయ్య మరో ఇద్దరు స్వామి, సిద్దలింగ ద్విచక్రవాహనంపై పైతోట నుంచి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. గాయపడిన వీరిని ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి స్వామి, పాలయ్యను మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. పాలయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరు మణిపాల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పాలయ్య మృతి చెందాడని బంధువులు తెలిపారు. మృతుడికి భార్య అంజినమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను వార్డు కౌన్సిలర్ పైతోట సంజీవప్ప పరామర్శించారు.

పట్టపగలే..విద్యుత్ వెలుగులు



మధుటాకీస్ వెనుక వీధిలో ఇలా..



కంపోస్టుయార్డు వద్ద వెలుగుతున్న వీధిలైటు

రాయదుర్గంటౌన్: పట్టణంలో వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పట్టణంలోని 32 వార్డుల్లో మొత్తం 3,052 వీధిదీపాలు ఉండగా ప్రధాన రహదారులతోపాటు వీధుల్లోని విద్యుత్ స్తంభాలకు ఉన్న 200లకు పైగా దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. ఇప్పటికే రూ.లక్షల్లో విద్యుత్ బకాయి పేరుకుపోయి చెల్లించేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. వీధిదీపాల నిర్వహణకు నెలకు దాదాపు రూ.5 లక్షల చొప్పున అంటే ఏడాదికి రూ.రూ.60 లక్షల కరెంట్ బిల్లు చెల్లించాల్సిన పరిస్థితి. అయితే రాయదుర్గంలో పగటిపూట నిత్యం వీధిదీపాలు వెలుగుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ ప్రతాప్‌ను అడగ్గా స్తంభాలకు విద్యుత్ థర్ట్ లైన్ లేని ప్రాంతాల్లో దీపాలు వెలుగుతున్నట్లు చెప్పారు. థర్ట్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి విద్యుత్‌శాఖ అధికారులకు పంపామన్నారు.

నెత్తిమీద తీగ.. తగిలితే గోవిందా!



పోలీసు స్టేషన్ సమీపంలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

కుందుర్పి: కుందుర్పి – నాగేపల్లి రోడ్డులోని ప్రధాన రహదారిపై పోలీసు స్టేషన్ సమీపంలో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులు, స్థానికులు బెంబేలెత్తుతున్నారు. ప్రమాదం జరిగితే తప్పా విద్యుత్ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని స్థానికులు మండిపడుతున్నారు.

పుస్తకాలపై అవగాహన కల్పించాలి

కూడేరు: పుస్తకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కూడేరు గ్రంథాలయాధికారిణి రాధారాణి తెలిపారు. మంగళవారం కూడేరు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయంలో ఉండే విలువైన పుస్తకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారిణి రాధారాణి మాట్లాడుతూ గ్రంథాలయాల్లో జనరల్ నాలెడ్జ్, పోటీ పరీక్షలుకు సంబంధించినవే కాకుండా ఇంకా విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వసంత, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బోల్తా



కరిడిపల్లి వద్ద బోల్తా పడిన ఆర్టీసీ బస్సు

శెట్టూరు: మండల పరిధిలోని కరిడిపల్లి గ్రామం వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. కళ్యాణదుర్గం నుంచి కనుకూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు.. మార్గం మధ్యలో కరిడిపల్లి వద్ద అదుపు తప్పి రైతు పొలంలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. బస్సులో కేవలం ఐదుగురు ప్రయాణికులు మాత్రమే ఉన్నారు. అయితే ఎవరికీ ప్రమాదం జరగలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

భూసార పరీక్షలతో అధిక దిగుబడి



భూసార పరీక్ష పత్రాన్ని అందిస్తున్న లీడ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ యశోద

కూడేరు: భూసార పరీక్షలు చేయించుకుంటే పంటల సాగుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, అధిక దిగుబడి సాధించొచ్చని ఇంటర్నేషన్ ఆర్గనైజేషన్ లీడ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ యశోద అన్నారు. మంగళవారం ముద్దలాపురంలో డిజిటల్ గ్రీన్, కార్డు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్వశక్తి రైతు సంఘంలోని రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులు తెచ్చిన మట్టికి పరీక్షలు నిర్వహించి, వెంటనే భూసార పరీక్షా ఫలితాల పత్రాలను రైతులకు అందజేశారు. లీడ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యశోద, కార్డ్ సంస్థ ప్రతినిధి నిర్మలా రెడ్డి, ఏఓ విజయ కుమార్ మాట్లాడారు. రైతులు ఫార్మర్ చాట్ యాప్‌ను స్మార్ట్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్డ్ సంస్థ ప్రతినిధి నిర్మలా రెడ్డి, ఏఓ విజయ కుమార్, ఎంపీఈఓ నస్రీన్, రైతు సంఘం అధ్యక్షుడు బొజ్జన్న, కార్యదర్శి హంపమ్మ, సభ్యులు శేషాద్రి, అశోక్, రామాంజనేయులు, డేటా ఆపరేటర్స్ సీఈఓ అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరం

బొమ్మనహాళ్: సత్యసాయి భజన మందిరంలో మంగళవారం చేంజ్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో కర్నూలు ఆమెలియే కంటి ఆసుపత్రి, అనంతపురం మార్క్ ఆస్పత్రి సౌజన్యంతో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గుండె,కంటి వైద్య శిబిరాన్ని స్థానిక తహసీల్దార్ షర్మిళ ప్రారంభించారు. వంద మందికి పరీక్షలు చేశారు. 48 మందిని, గుండె, కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. నిర్వాహకులు చేంజ్ ఫర్ సొసైటీ టీం వ్యవస్థాపకులు జాబివుల్లా షేక్, కాశెంశెట్టి సుదీర్, రాచెర్ల రాజశేఖర్, ప్రణ్ సాయి , నారాయణస్వామి, కేబీ హనుమంతు రాయుడు, తిలోత్తమ, లహరి పాల్గొన్నారు.